ఎమ్మెల్యే పైళ్లను సన్మానించిన గీత కార్మిక సంఘం

నవతెలంగాణ- వలిగొండరూరల్

భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్లరేపాక గౌడ సంఘం తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్ల రేపాక గౌడ సంఘం సభ్యులు గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి గుడి దగ్గర సీసీ కెమెరాఏర్పాటు చేయ ఎమ్మెల్యేను అడగగా మంజూరు చేశారు.ఆదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు మార్క సత్యనారాయణ గౌడ్ , జువ్వగాని స్వామి , సర్దార్ సర్వాయి పాపన్న , జువ్వగాని శ్రీనివాస్, జువ్వగాని బిక్షపతి, దంతూరి రఘునాథన్ , జువ్వగాని సుమన్ , దంతూరి రవిశంకర్ , జువ్వగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని మదనపల్లి గ్రామంలో నల్ల పోచమ్మ దేవాలయానికి సీసీ రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ ,గ్రామ శాఖ అధ్యక్షుడు సుంచు మహేందర్ ,పంచాయతీ కార్యదర్శి మహేందర్, వార్డు సభ్యులు బాలరాజు, కిషన్, బిక్షపతి ,మాజీ సర్పంచ్ సుంచు యాకూబ్, పార్టీ నాయకులు రఘు నందన్ ,దశరథ ,వీరయ్య లక్ష్మీనారాయణ, రమేష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డిపై.. ధిక్కార స్వరం

జిల్లాలో బహిర్గతమవుతున్న వ్యతిరేకత

- మొన్న వట్టె.. నిన్న వేముల.. మరి రేపు
- ఇప్పటికే బీఆర్‌ఎస్‌లో గ్రూప్ వార్ రగడ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్‌లో అసంతృప్తులతో పాటు ధిక్కార స్వరమూ రోజురోజూకీ పెరుగుతోంది. నిజానికి ప్రతి నియోజకవర్గంలో దాదాపు గ్రూప్ వార్‌తో గులాబీ క్యాడర్ సతమతమవుతోంది. అయితే ఈ గ్రూప్ వార్‌కు ప్రధాన కారణం నేతల మధ్య సఖ్యత లేకపోవడమేనని తెలుస్తోంది. అటు ఆలేరు మొదలుకుంటే.. నాగార్జునసాగర్ వరకు.. ఇటు మునుగోడు నుంచి కోదాడ వరకు ఎటు చూసినా అసంతృప్తులు, ధిక్కార స్వరమే విన్పిస్తోంది. అయితే ఉమ్మడి జిల్లాలో ఎప్పట్నుంచే గ్రూప్ వార్ కొనసాగుతున్నా.. కీలక నేతలపై పెద్దగా బహిర్గతం కాలేదు. కానీ తాజాగా జిల్లా కీలక నేత, మంత్రి జగదీశ్‌రెడ్డిపై గతంలో ఎన్నడూలేని విధంగా ధిక్కార స్వరం వినిపించడం కొసమెరుపు.





నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొదటి విడతలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి, అప్పటి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశందే హవా అంతా. మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రయారిటీ ఇవ్వడం.. జిల్లా రాజకీయాల్లో వేముల వీరేశం యాక్టివ్‌గా ఉండడం.. తదితర కారణాల నేపథ్యంలో అప్పుడు ఎక్కడా చూసినా వేముల వీరేశం పేరు విన్పించేది. మంత్రి జగదీష్ రెడ్డి, వేముల వీరేశంలది ఒకటే మాట అన్నట్టుగా ఉండేది. అయితే 2018 ఎన్నికల సమయంలో ఆ ఇద్దరి మధ్య వైరం ఏర్పడింది. ఇక అప్పటి నుంచి ఇద్దరి మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నప్పటికీ పెద్దగా బహిర్గతం కాలేదు. నాలుగున్నరేండ్ల కాలంలో ఏనాడూ ఏ వేదికపై మంత్రి జగదీశ్‌రెడ్డికి వ్యతిరేకంగా వేముల వీరేశం మాట్లాడిందిలేదు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల టికెట్ ప్రకటించడంతో నకిరేకల్ టికెట్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఇవ్వడంతో ఒక్కసారిగా ఇటు పార్టీ అధిష్టానంపైన.. అటు మంత్రి జగదీష్‌రెడ్డిపైన విరుచుకుపడ్డారు. మంత్రి జగదీశ్‌రెడ్డి నన్ను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. పలు ఇంటర్వ్యూల్లోనూ తన ఆవేదనను వీరేశం వ్యక్తం చేయడం గమనార్హం.

వార్డు మెంబర్‌గా గెలవని వ్యక్తిని మంత్రిని చేశామంటూ సంచలనం..

ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీని అన్నీ తానై నడిపిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డిపై మొదటిసారిగా సొంత పార్టీకి చెందిన నేత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. రాష్ట్ర ఏర్పాటు నాటి నుంచి తన అనుచరుడిగా ఉంటూ వస్తోన్న డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి జగదీశ్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. కనీసం వార్డు మెంబర్‌గా గెలవలేని వ్యక్తిని సూర్యాపేటలో ఎమ్మెల్యేగా గెలిపించి.. మంత్రి అయ్యేలా చేశామంటూ వ్యాఖ్యానించారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అణచివేస్తున్నారని, సూర్యాపేటలో సెకండ్ క్యాడర్ లీడర్ ఎదగకుండా మంత్రి తొక్కేస్తున్నారని విమర్శించారు.

వట్టె జానయ్యపై 42 మంది ఫిర్యాదులు..

మంత్రి జగదీశ్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడిన డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టె జానయ్యయాదవ్‌పై సూర్యాపేటలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.నిన్నమొన్నటి వరకు మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉంటూ వచ్చిన జానయ్యయాదవ్‌పై భూదందాలు చేయడంతో పాటు దుర్మార్గాలకు పాల్పడుతున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు అందడం గమనార్హం. ఇప్పటికే భూములు ఆక్రమించి బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు 42 మంది బాధితులు ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై సెప్టెంబర్ 1న మహాధర్నా

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు స్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న మహాధర్నా ను నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న 30 సమస్యలను, కేంద్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న 5 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిపెండ్ చేశారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వెంటనే రెండవ పీఆర్సీ, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూషనరీ పెన్షన్ విధానాన్ని రద్దు పరచాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పాఠశాలలో స్కావెంజర్‌లను ఏర్పాటు చేయాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు ఎం.సోమయ్య, టీపీటీఎఫ్ నాయకులు పీ.నాగిరెడ్డి, ఎస్‌టీఎఫ్ నాయకులు డీ. సైదులు, టిఎస్పిటిఏ నాయకులు షౌకత్ అలీ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, సత్యనారాయణ, కుర్షిత్ మియా, షామిన్ అయాన్, పెరుమాళ్ళ వెంకటేశం, కే. రత్తయ్య పి. వెంకలు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు నాగమణి, ఎండి. గఫార్, పి. ఏడుకొండలు, టీ.వెంకటేశ్వర్లు, బీ. అరుణ నర్రా రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట ఆటోనగర్ కార్మికులకు అన్నివేళల్లో అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆటోనగర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.అనంతరం ఆటోనగర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటన్నంటిని సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

సూర్యాపేట ఆటోనగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఆటోనగర్ లోని డీసీఎం లారీ మెకానిక్, ట్రాక్టర్, కార్, ఆటో మెకానిక్, డేటింగ్ అండ్ కలరింగ్, రెగ్జిన్ వర్కర్స్ యూనియన్లు సంయుక్తంగా సూర్యాపేట ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సోమ్లానాయక్, ఉపాధ్యక్షులుగా దేశోజుయాదగిరి, కోశాధికారి షేక్ సలీం, కార్యదర్శిగా కడారి వెంకన్నయాదవ్, ఉపాధ్యక్షులుగా దీకొండ మల్లయ్య, సహాయ కార్యదర్శిగా తోట మహేష్, గౌరవ సలహాదారులుగా ఎం.ఖాదర్ బెగ్ (బుచ్చా భాయ్), పందిళ్ళపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి , బాలశౌరి, చేపూరి సుదర్శన్‌నాయుడు, గంపల బాలయ్య, షేక్ జని, తాటి రాంబాబులతో పాటుగా కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ ఘపార్, బండారిపల్లి సంపత్ కుమార్, చిలుకూరి శివాజీ, ఉపేందర్, షేక్ మస్తాన్, పిట్టల వేణులను ఎన్నుకున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం

తిరుమలగిరి: కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పాటు బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి శూన్యమే జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో వికలాంగులకు పెంచిన పింఛన్ ప్రొసిడింగ్ పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే విద్యుత్ మూడుగంటలు మాత్రమే సరఫరా అవుతుందన్నారు.రూ.300 పింఛన్ మాత్రమే ప్రజలకు అందుతుంది తప్ప ఎలాంటి అభివృద్ధి జరగదన్నారు.ఇప్పటికే రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ప్రకటించిన విసయాన్ని ప్రజలు మర్చిపోవద్దన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఇప్పటికే మూడు గంటల విద్యుత్ మాత్రమే అందిస్తుందని తెలిపారు.రూ. 300 నుండి రూ.700 రూపాయల పింఛన్లు ఉన్నాయని ఇది జగమెరిగిన సత్యమని తెలిపారు.వీరిని రానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్. తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్, వైస్ ఛైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌కె.రజాక్, తిరుమలగిరి అర్వపల్లి నాగారం ఎంపీపీలు నెమరుగమ్ముల స్నేహలత,కూరం మణివెంకన్న, మనెన రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీలు దావుల వీరప్రసాద్‌యాదవ్, దూపటి అంజలి రవీందర్‌తో పాటు డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్,తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



తిరుమలగిరి:



రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగింది

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున్న చేపట్టి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటిందని, రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సూల్తానియా అన్నారు. శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము హరితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున్న చేపట్టి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటినట్టు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంతటి పచ్చదనం ఇప్పుడు మనం కళ్లారా చూస్తున్నామన్నారు. 2014 ముందు ఎక్కడ చూసిన కనుచూపు మేరలో చెట్లు, పచ్చదనం లేక ఎడారిలా ఉండేదన్నారు. కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 421 గ్రామ పంచాయితీలు, 104 మున్సిపల్ వార్డులలో 4 లక్షల మొక్కలు నాటుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరుమల్లయ్య, మండల అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, తహశీలుదారు అంజిరెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ నోముల పద్మ మహేందర్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్ నాటారు.

భగత్‌కు యాదవ్ పోటు

- వ్యతిరేకిస్తోన్న సొంత సామాజికవర్గం నేతలు
- త్రిపురారంలో నేతల అసమ్మతి సమావేశం
- టికెట్ ఇవ్వొద్దంటూ తీర్మానం

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అసమ్మతి చల్లారడం లేదు. ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌యాదవ్‌కు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ శనివారం సొంత సామాజికవర్గానికి చెందిన నేతలు సమావేశం కావడం గమనార్హం. వాస్తవానికి ఉప ఎన్నిక ముగిసిన మూణ్ణాళ్లకు ఎమ్మెల్యే భగత్ వ్యవహార శైలి బాగోలేదంటూ సొంత పార్టీ నేతలు వీలుచిక్కినప్పుడల్లా విమర్శించిన సంగతి తెలిసిందే. సాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే భగత్‌గా ఉంటూ వచ్చింది. ఈ క్రమంలోనే మరో ఇద్దరు ముగ్గురు నేతలు సైతం ఎమ్మెల్యే కావాలనే పక్షుల పెడుతున్నారనే ఆవేదనతో సొంత కుంపటి పెట్టుకున్నారు. ఎమ్మెల్యే భగత్‌కు వ్యతిరేకంగా నియోజకవర్గంలో అసమ్మతి నేతలంతా భారీగా ఒక్కటి కావడం గమనార్హం.

త్రిపురారంలో అసమ్మతి యాదవ సమావేశం..

నాగార్జునసాగర్ అసెంబ్లీ టికెట్‌ను నోముల భగత్‌కు కేటాయించడంపై నియోజకవర్గంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన అసమ్మతి నేతలంతా రహస్యంగా సమావేశమయ్యారు. త్రిపురారం మండలం పెద్దదేవలపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే రాంమ్మూర్తి యాదవ్ నివాసంలో యాదవ సంఘం నాయకులు సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని యాదవ సామాజికవర్గానికి చెందిన బలమైన నేతలు కడారి అంజయ్యయాదవ్, మన్నెం రంజిత్‌యాదవ్, గురువయ్యయాదవ్, కట్టబోయిన అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే రాంమ్మూర్తి యాదవ్ కుమారులు సమావేశంలో పాల్గొనడం గమనార్హం. లోకల్ యాదవ లీడర్లకే బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని తీర్మానించినట్లు సమాచారం.

సానుభూతితో గెలిపించాం.. నియంతృత్వ ధోరణితో లెక్క చేయట్లే..

ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఆకస్మిక మరణంతో ఏర్పడిన ఉప ఎన్నికలో ఎంతోమంది యాదవసంఘం సీనియర్ లీడర్లు ఉన్నా.. పార్టీ అధిష్టానం భగత్‌కు టికెట్ ఇస్తే.. సానుభూతితో ఎంతో కష్టపడి గెలిపించామంటూ యాదవ సంఘం నేతలు వ్యాఖ్యానించారు.కానీ ఎమ్మెల్యే భగత్ గెలిచిన తర్వాత ఏనాడూ యాదవ నేతలను పట్టించుకోకుండా నియంతృత్వ ధోరణితో ఎవ్వరినీ లెక్కచేయడంలేదని మండిపడ్డారు. కనీస మర్యాద ఇవ్వకుండా ప్రవర్తించారని సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవరాహిత్యం, లెక్కలేని తనం వల్ల సాగర్ నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్న భగత్ టికెట్‌ను పున:పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.

రెండు లక్షల రుణమాఫీపైనే మొదటి సంతకం

- సూర్యాపేట సభలో సీఎం పచ్చి అబద్ధాలు మాట్లాడారు
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రెండు లక్షల రుణమాఫీపైనే మొదటి సంతకం పెడతామని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినయిర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన 200 మంది ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ కోమటిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎవరు సీఎంగా ఉన్న తాను కీలకంగా వ్యవహరిస్తూ రుణమాఫీ చేయిస్తానని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ గతంలో నల్లగొండను దత్తత తీసుకుంటానని చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం ఎక్కడ కూడా 14 గంటల కన్నా ఎక్కువ విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు.దత్తత తీసుకున్న నల్లగొండలో ఎలాంటి డబల్ బెడ్రూంలు ఇంతవరకు పేదలకు పంపిణీ చేయలేదన్నారు. గజ్వేల్ లో 25 వేల డబల్ బెడ్ రూమ్ లను నిర్మించి నల్లగొండలో ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. నల్లగొండలో ఒక్క ప్రధాన రోడ్డును వేసి అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు.ఈ విధంగా ప్రజలను మోసం చేసి వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో తనను నల్గొండ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని పచ్చి అబద్ధాలు ఆడాడని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మోసాలను మరోసారి నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వెలుగుపల్లి మాజీ సర్పంచ్ జూలకంటి వెంకట్ రెడ్డి, నాయకులు చెల్ల పద్మారెడ్డి, బ్రహ్మాచారి, చెలక సైదిరెడ్డి, ఎం.రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులివ్వాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిత్యవసర వస్తువులు రేషన్ దుకాణాల్లో ఇవ్వాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి కోరారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కౌసల్య, మన్నెమ్మ, సహాయ కార్యదర్శి మంగమ్మ, ఉపాధ్యక్షురాలు పిలమర్తి అంజలి, అనిత, కొండేటి పద్మ, మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-2కు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ అధికారి టీ.విజయేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9494345471 సంప్రదించాలని తెలిపారు.

అభివృద్ధిలో తెలంగాణ నెంబర్‌వన్

- బీసీబంధు చెక్కులను అందజేసిన గుత్తా, భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమం అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయాదవ్, ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. శనివారం ఎస్‌వీ గార్డెన్లో బీసీ బంధు 300 మందికి మూడు కోట్ల రూపాయల విలువచేసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందే విధంగా ప్రభుత్వం బీసీ బందు ద్వారా ప్రోత్సహిస్తుందన్నారు. 100% సబ్సిడీతో ఈ ఆర్థిక సాయం అందజేస్తున్నారని బీసీ సామాజిక వర్గ ప్రజలు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం ఎందుకు కేసీఆర్ పట్టుదలతో పనిచేస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సంక్షేమ రాష్ట్రంగా మారుస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ సాధించబోతున్నారని



మిర్యాలగూడలో మరోసారి భాస్కర్ రావుకు గెలిపించి నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంతురెడ్డి, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఓటు చాలా విలువైనది

- కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సమాజంలో ఓటు విలువ చాలా గొప్పదని, దానిని అమ్ముకోకుండా సమాజానికి ఉపయోగపడే మంచి నాయకుడికి ఓటు వేసి ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు వస్తుందని, పిల్లలు తమ తల్లిదండ్రులు



ఓట్లను నోట్లకు అమ్ముకోకుండా సమాజానికి సేవ చేసే మంచి నాయకునికి స్వతంత్రంగా ఓటు వేయమని చెప్పాలన్నారు. సమాజంలో ఓటు విలువ ఎంతో గొప్పదని దానిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని పేర్కొన్నారు. ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మండల అభివృద్ధి కోసం తన సొంత నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ దివ్యరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఉపాధ్యాయులు సీఎస్.శ్రీనివాస్, కొర్ర లోక్యానాయక్, శ్రీపతిరావు, నల్ల నరసింహ, సైదానాయక్, జగదీష్, దేవకుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-దేవరకొండ



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆరోవ డివిజన్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చినా అనంతరం హామీలు మరిచిపోయారన్నారు. 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదని కనీసం వారు బాధలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంలో విఫలమయ్యారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ 5117 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్న వాటిని విడుదల చేయకుండా విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ బుడిగ వెంకటేష్, ప్రజాతంత్ర నాయకులు కంబాలపల్లి ఆనందు, నల్ల వెంకటయ్య లింగయ్య, నాగంటి నాగరాజు, రాహుల్, దున్న రవి, శివాని, అంజలి, మనీషా, అనూష, మహేశ్వరీ, భూషరాజు రాము, దేవేందర్, శివ, చరణ్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలి

- పెండింగ్ క్లయిమ్స్‌ను విడుదల చేయాలి
- 28న లేబర్ ఆఫీస్ ముందు ధర్నా
- చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణ కమిటీ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్‌లో సలివోజు సైదాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కార్మికశాఖ మంత్రి మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటారు సైకిళ్ళు ఇస్తామని ప్రకటించి నేటికీ సంవత్సరం కావస్తున్న



ఒక్క మోటార్ సైకిల్ కూడా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వెంటనే మోటార్ సైకిల్ పంపిణీకి సంబంధించిన విధివిధానాలను రూపొందించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదాలు, సహజ మరణాలు, పెళ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక నష్టపరిహారాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కొత్తగా తీసుకువచ్చిన తంబు సిస్టం వలన కార్మికులు పనిచేసే చేతి వేళ్లపైన గీతలు అరిగిపోయి తంబులు రాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆలోచించి ఐరీస్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఈనెల 28వ తేదీన జిల్లా లేబర్ అధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి అద్దంకి నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బోడ ఇస్తారి, ఎండీ. సుల్తాన్, సీత, వెంకటయ్య, మీసాల శంకర్, బైరోజు ఆంజనేయులు, కావునపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజవర్గాన్ని అన్ని రంగాలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆరు కోట్లతో మిర్యాలగూడ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులను, మండలంలోని వీటి పాలెం గ్రామంలో 30 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మండలంలోని నిర్మించిన దుబ్బ తండ గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వై జంక్షన్, నందిపాడు, ఈదులగూడెం జంక్షన్‌ల వద్ద అలంకరణంగా తీర్చిదిద్దునున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులను వెడల్పు చేస్తున్నట్లు చెప్పారు. మూడు చోట్ల స్వాగత తోరణాలను ఏర్పాటు చేయనున్నట్లు



తెలిపారు. మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో పంచాయతీ భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. అన్ని రంగాలలో నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిట్టిబాబు నాయక్, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకుమర్తి గణేష్, కౌన్సిలర్ సాధినేని శ్రీనివాస్‌రావు, సైదులుయాదవ్, యాదగిరి, రామకృష్ణ, చౌగాని బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నిడమనూరు



రానున్న సాధారణ ఎన్నికలను అధికారులంతా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ , ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై రెవిన్యూ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా అయన మట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న 299 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించేందుకు రూట్ మ్యాప్‌ను సిద్దం చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రగాన్ని అదేశించారు. ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు కృష్ణయ్య, జయశ్రీ, యాదగిరి, ప్రమీల, సరోజ, సీఐలు బిసన్న, గాంధీనాయక్, ఎస్ఐలు గోపాల్‌రావు, శోభన్‌బాబు, సురేష్, సంపత్, రమేశ్, ఎన్నికల సిబ్బంది రషీద్, రాజీరెడ్డి, అనిల్ తదితులు పాల్గొన్నారు.



ఎన్ఎంఆర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- గుత్తా, భాస్కర్‌రావులకు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్ఎస్పీలో పనిచేసే ఎన్ఎంఆర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శనివారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఎంఆర్‌లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎన్ఎస్పీ కాల్వ పరిధిలో ఎన్ఎంఆర్ లుగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అతి తక్కువ జీతం ఇవ్వడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. నిత్యం కాలువల వెంట విధులు నిర్వహించే ఎన్ఎంఆర్‌లు అనేక విషపురుగుల కాటుకు గురై మృతి చెందుతున్నారని దాని ఫలితంగా అతని కుటుంబ వీధిన పడుతుందని, ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లు గా పనిచేస్తున్న కనీస వేతనం అందడం లేదన్నారు.ఎన్ఎంఆర్‌లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి క్రమబద్ధీకరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్పందించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, భాస్కర్‌రావులు ప్రభుత్వ దృష్టిని తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్‌లు రాములు, ఎం.ఏ.మతిన్, ఎండి.మూర్తుజ, సిహెచ్.బాబురావు, అమినోద్దీన్, హరిబాబు, ఎండి.నూర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమం కోసమే సమాలోచనలు

- ఇతరులతో ఎవరికి సంబంధం లేదు
- జనశక్తి నేత అమర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పది నెలల జైలు జీవితం గడిపి 2023 ఏప్రిల్ నెలలోనే విడుదలైన జనశక్తి నాయకులు కూర రాజన్నను కలువడానికి, ఆయన ఆరోగ్య స్థితిని వాకబు చేసి పరామర్శించడానికి దేశం నలుమూలలా ఉన్న పూర్వ సహచరులు అనేకమంది ఆసక్తి కనబరుస్తున్నారు. ఎన్నికలతో గానీ, ఎన్నికలతో ముడిబడ్డ పార్టీలకుగానీ, వ్యక్తులకు గానీ ఈ సమాలోచనలకు ఎలాంటి సంబంధం లేదని జనశక్తి నేత అమర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగిన కిసాన్ ఆందోళనలో చురుగ్గా పాల్గొన్న బీహార్ కిసాన్ సమితి (బీకే ఎస్), భూమిహీన్ కిసాన్ సంఘర్ష్ సమితి(బీకేఎస్ఎస్), బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నేతలు ముగ్గురు గత 24వ తేదీన రాజన్న ను కలిసి పరామర్శించి, స్వేచ్ఛాయుత వాతావరణంలో మాట్లాడానికి వచ్చారు. ఈ సందర్భంగా రాజన్న, నన్ను (అమర్) కూడా ఆహ్వానిస్తే వెళ్లాను. భారత రైతాంగం ప్రత్యేకించి ఉత్తర భారత రైతులు ప్రాణాలొడ్డి సాగించిన ఆందోళనతో దిగివచ్చిన భారత ప్రధానమంత్రి రైతులకు క్షమాపణలు చెప్పి ఒప్పుకున్న డిమాండ్లు నేటికీ అమలు జరగక పోవడంతో దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగంలో ఆందోళన వాతావరణం నెలకొంది. పరస్పర పరామర్శల తర్వాత కిసాన్ ఆందోళన దశా దిశా గురించి కొన్ని సలహాలను వారు రాజన్నను అడిగారు. అంతేగాని ఈ సమాలోచనల్లో ఎన్నికలు గానీ, ఆయా ఎన్నికల పార్టీలు గానీ, లేదా వ్యక్తులు గానీ చర్చనీయాంశమే కాదు. ఇదే విషయం శుక్రవారం మధ్యాహ్నం పోలీసుల నిఘా మధ్య కూడా తోటలో మమ్మల్ని కలవడానికి వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కూడా స్పష్టం చేశామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరుగుతున్న ఈ సమాలోచనల గురించి తెలుసుకుని అనుమానాలతో వచ్చిన పోలీసులు సుదీర్ఘ పరిశీలన, విచారణల అనంతరం ఇదే విషయం నిర్ధారించుకుని సొంత పూచీకత్తుపై అదే రోజు సాయంత్రం కల్లా మాకు స్వేచ్ఛ కల్పించారు. ఈ సందర్భంగా మాకు స్వేచ్ఛ కల్పించుటకు సహకరించిన న్యాయవాదులు, హక్కుల సంఘాలు, పలు విప్లవ సంస్థలు, ప్రజా సంఘాలు, పార్టీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఎన్నికలతోగానీ, ఎన్నికలతో ముడిబడ్డ పార్టీలకుగానీ, వ్యక్తులకుగానీ ఈ సమాలోచనలకు ఎలాంటి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేస్తున్నానని తెలిపారు.

ఫోర్టీఫైడ్ బియ్యంపై అపోహలు వీడండీ...!

- ఎఫ్‌సీఐ మేనేజర్ సుకేష్
- నాణ్యమైన సేవలందిస్తున్న ఎఫ్‌సీఐ
- పలు రాష్ట్రాలకు ఫోర్టీఫైడ్ బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

భారత ఆహార సంస్థ అందిస్తున్న అత్యంత పోషక విలువలతో కూడిన పోర్టిఫైడ్ బియ్యంపై ప్రజలు అపోహలు మానుకొని, ఆదరించాలని ఎఫ్‌సీఐ మిర్యాలగూడ మేనేజర్ బీకే.సుఖేష్ అన్నారు. శనివారం భారత ఆహార సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంస్థ అందిస్తున్న నాణ్యమైన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకుగాను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సందర్శన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ పోషక లోపాలను తొలగించేందుకు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అయ్యే బియ్యం అత్యంత నాణ్యతతో ఉండాలనే ఉద్దేశంతో ఐరన్, పోలిక్ యాసిడ్, బీ12 వంటి మినరల్స్‌తో కూడిన 45 బియ్యాన్ని తయారు చేసినట్టు



తెలిపారు. ప్రజలకు దీనిపై అవగాహన లేక ప్లాస్టిక్ బియ్యమని అపోహ పడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. 45 బియ్యం వాడటం వలన ఎనీమియా వంటి రోగాలను చెక్ పెట్టే అవకాశం ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందజేసేందుకు ధాన్యం సేకరణ దగ్గర నుండి నిల్వ, పంపిణీ వరకు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1,55,236 మెట్రిక్ టన్నుల బలవర్ధకమైన బియ్యాని సేకరించామని, వాటిలో దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చేందుకు 90,205మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. అనంతరం గూడంలలో బియ్యం నిల్వ చేసే విధానాన్ని, రోజువారి తీసుకునే జాగ్రత్తలను విలేకరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు రమేష్, శేఖర్‌బాబు, శివకుమార్, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనమివ్వాలి



పెద్దవూర

నవతెలంగాణ-పెద్దవూర

కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీములో ఉన్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి ఇతర రంగాలను ప్రైయివేటుపరం చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని తక్షణమే ఉపసంహరించుకొని వీరందరినీ రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఊపాధ్యక్షులు అవుత సైదయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం పెద్దవూరలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని



తిప్పర్తిలో...

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం రెవిన్యూ అధికారి ఎస్‌టకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పెద్దవూర మండల కో కన్వీనర్ దుబ్బా రామచంద్రయ్య, ఆశా వర్కర్లు, జిల్లా నాయకులు వెంకటమ్మ, సత్యమ్మ, శోభ, లక్ష్మమ్మ, జానకమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం చిట్యాల మండలం తహసిల్దార్ కార్యాలయం



నల్లగొండ

ముందు ధర్నా నిర్వహించిన అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహంకాళి పద్మ, గోలి జయసుధ, పత్తి అరుణ, మేడి లావణ్య, మల్లం పూజ, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి కోరారు. ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ హరిబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వర్ణ, రాజేశ్వరి, మాధవి, సరస్వతి, రాణి, రమాదేవి, లక్ష్మీ, ముంతాజ్, కీర్తన, జ్యోతి, అనిత, మంగతి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా కార్యకర్తలు తమ సమస్యలను



నాంపల్లి

పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ



చిట్యాలటౌన్

సంఘం ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామావత్ కవిత, సునీత, లలిత, కవిత, సైదమ్మ, అరుణ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : ఆశా వర్కర్లకు పారితోషకాలు కాకుండా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐ అమరేందర్‌రెడ్డికి సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణతో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మొత్తం 11 డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆగస్టు 29న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా, సెప్టెంబర్ 5న పీహెచ్సీ కార్యాలయం ముందు ధర్నా, సెప్టెంబర్ 11న వైద్య ఆరోగ్యశాఖ శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాదు నందు భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

తిప్పర్తిలో...



మిర్యాలగూడ

ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం 18 వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ డిమాండ్ చేశారు.శనివారం తిప్పర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు టీ.పార్వతమ్మ, నిర్మల, బిక్షవమ్మా, ఎల్లమ్మ, జ్యోతి, పుష్పలత, ధనమ్మ, ప్రేమలత, శైలజ, శారద, పద్మ, రేణుక, కవిత, తదితరులు పాల్గొన్నారు.

మేడి విక్రమ్‌కుమార్‌కు ఎంబీబీఎస్‌లో సీటు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన మేడి విక్రమ్ కుమార్ కష్టపడి చదివి ఎంబీబీఎస్(ఏ క్యాటగిరి)లో సీటు సాధించాడు. కట్టంగూరు మండలం అయిటిపాములకు చెందిన మేడి రామలింగయ్య, భాగ్యమ్మ వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. వారి కుమారుడైన మేడి విక్రమ్ కుమార్ చిన్నప్పటి నుంచే కష్టపడి పట్టదలతో చదివాడు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు నకిరేకల్ ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ఆ తర్వాత ఇంటర్మీడియట్ విద్యను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భువనగిరిలో పూర్తి చేశారు. ఆలిండియా స్థాయిలో నీట్ ఎంట్రెన్స్ రాశారు. 2023 -24 విద్యాసంవత్సరానికి గాను నీట్ లో 408 మార్కులు సాధించారు. ఎస్సీ మాదిగ కులానికి చెందిన విక్రమ్ కుమార్ భాస్కర్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఏ క్యాటగిరి లో సీటు సాధించాడు. విక్రమ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు రామలింగం, భాగ్యమ్మ, బంధువులు బొజ్జ సైదులు హర్షం వ్యక్తం చేశారు. దాతలు ఎవరైనా ముందుకు వస్తే 9849742712ను సంపాదించాలని విక్రమ్‌కుమార్ కోరుతున్నాడు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల గ్రామానికి చెందిన చెరిపల్లి అమూల్య, ఇడం లక్ష్మయ్యలకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కులను శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సర్పంచ్ ఇడం రోజా, తాడి కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ అందజేశారు. ఈ సందర్భముగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం, సర్పంచ్ ఇడం రోజా, బీఆర్ఎస్ నాయకులు బీమగాని యాదయ్య, మాదగాని వెంకటేష్ గౌడ్, ఎండీ. జల్లు, చేరిపల్లి రమేష్ నేత,మధు, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
ఆదివారం 27 ఆగస్టు 2023



న్యాయమైన ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమ పంగు రాధాకృష్ణ అన్నారు.శనివారం మండలకేంద్రంలో తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికం రూ.18 వేలివ్వాలని కోరారు.అదనపు పనులు చేయించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో సీతయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, ఆశాలు పాల్గొన్నారు.



డెక్కన్ సిమెంట్స్‌లో హరితహారం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం ప్రాంగణంలో శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. ఒకే రోజు 3,500 మొక్కలను నాటామన్నారు.2021 ఏప్రిల్ నుండి 26 ఆగస్టు 2023 వరకు పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో, 35 వేల మొక్కలను నాటి పోషిస్తున్నట్టు తెలిపారు.మొక్కలను పెంచడానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావిపహాడ్ సర్పంచి నంబూరి కృష్ణారెడ్డి, పరిశ్రమ కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 70 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ల సమావేశం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కోదాడ నియోజకవర్గంలో తాను,ఉత్తమ్‌పద్మావతిరెడ్డి 50 వేల మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.నవంబర్ 30న పోలింగ్ జరుగుతుందని, అక్టోబర్ 6న షెడ్యూల్ వస్తుందని తెలిపారు .ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎస్సీఎల్ గుర్రంపోడు పులిచింతలలో వందలాది ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తల మీద పోలీసు దాడులు పెరిగాయన్నారు.హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో కూడా అవినీతి, అక్రమాలు జరిగాయని, మున్సిపల్ కమిషనర్ ఆఫీసులో ఫైల్ మాయమయ్యాయని స్వయంగా పోలీస్ కేసు పెట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు తాగునీటి,ఆరుతడి పంటల కోసం నీటిని విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న, మంజునాయక్, తన్నీరు మల్లికార్జున్,అరుణ్‌కుమార్, ఏడు మండలాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మొక్కిన మొక్కు తీర్చుకున్న సర్పంచ్ జొన్నలగడ్డ

నవతెలంగాణ కోదాడరూరల్

శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌కు రెండోసారి టికెట్ రావాలని అత్యధిక మెజార్టీతో గెలవాలని అనంతగిరి,ఖానాపురం సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ మొక్కుకున్న మొక్కును శనివారం తమ్మరబండపాలెంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తమ్మర గ్రామంలోకి రాగానే గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మెన్ కనగాల శ్రీధర్ కమిటీ సభ్యులు బొజ్జగోపి, కృష్ణయ్య, బాపట్ల రవి, కనకయ్య, సైదాబీ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యమని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, నరేష్ అన్నారు.గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఐటీఎం,ఓరియంటల్ యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేశామని తెలిపారు. మండలపరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామీణ అవగాహనా సదస్సులో పాల్గొని వారు పరిశీలించారు.ఈ ప్రక్రియలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గ్రామపటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్‌డయాగ్రామ్, పైచార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ షరీఫ్, ఉపసర్పంచ్ లింగయ్య, రైతులు మాధవరావు, రవీందర్, వెంకన్న, సైదులు, వెంకులు, కలమ్మ ,వజ్రమ్మ, ఐటీఎం మరియు ఓరియంటల్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు ప్రవీణ్, హేమంత్, శివ, సాయి, పవన్, భరద్వాజ్, సూరజ్, యశ్వంత్, శివ, విక్టర్ పాల్గొన్నారు.





ఘనంగా గాయత్రి నర్సింగ్‌హోం వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఘనత గాయత్రి నర్సింగ్‌హోమ్‌దేనని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శెనగాని రాంబాబుగౌడ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ ఫ్లైఓవర్ కింద జిల్లా మైనార్టీ నాయకులు సాజిద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్, గాయత్రి దంపతులు కేక్ కట్ చేశారు.అనంతరం శనగాని రాంబాబు గౌడ్ మాట్లాడారు.పూర్వపు నల్లగొండ జిల్లా వైద్య చరిత్రలో కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడిన ఘనత సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాయత్రి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్‌కే దక్కిందన్నారు.హాస్పిటల్స్ స్థాపించి 29 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. పేద ప్రజలకు ఎన్నో క్లిష్టమైన కేసులను సైతం డాక్టర్ ఆపరేషన్లు చేసి ప్రాణం పోశారన్నారు.మహానగరాలకు వెళ్లకుండా నిరుపేదలకు తన శక్తి మేరకు వైద్యం అందించి నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడని కొనియాడారు. కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడారని తెలిపారు.29 మంది వితంతువులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాచకొండ దేవయ్య, ఉప్పలమధు, తండు రమేష్ ,లాలూనాయక్, ఉపేందర్,వాసంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల వెంట కంపచెట్లు తొలగింపు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళ గ్రామానికి హైదరాబాద్ నుండి యాతవాకిళ్ళకు వస్తున్న బస్సుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను శనివారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు చొరవతీసుకొని తొలగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు ప్రయాణంలో ప్రమాదంగా మారడంతో చెట్లను తొలగించామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గొట్టం ప్రకాష్, కుర్రి కాశయ్య, బైరి చిన్నశీను, డాక్టర్ సత్యం,సోషల్‌మీడియా ఇన్‌చార్జి బైరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల వేతన సవరణ కమిటీ ఏర్పాటు

- సీపీఎస్ విధానం రద్దుతో పాటు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



ఉద్యోగుల వేతన సవరణ కమిటీ ఏర్పాటు, సీపీఎస్ విధానం రద్దుతో పాటు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరారు.కోర్టు కేసులు పరిష్కరించి బదిలీలు, ప్రమోషన్లు వెంటనే జరపాలని, పండిట్, పీఈటీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.దశల వారీ పోరాటంలో భాగంగా సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. 2023 జూన్ 30 తో మొదటి పీఆర్సీ గడువు ముగిసినందున వెంటనే రెండో పీఆర్సీ నియమించాలని పేర్కొన్నారు. జూలై నుండి మధ్యంతర భృతి ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఇతర శాఖల ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై కోర్టులో ఉన్న కేసును వెంటనే పరిష్కరింపజేసి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరపాలన్నారు. పండితులు, పీఈటి పోస్టుల అప్ గ్రేడేషన్ చేసి పదోన్నతులు కల్పించాలని, మోడల్ స్కూల్ ,గిరిజన, గురుకుల సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని కోరారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వెంటనే వర్తింపచేయాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు, కేజీబీవీ,యూఆర్ఎస్ సిబ్బందికి కారుణ్య నియామకాలు, ఆరోగ్యకార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.317జీవో వలన నష్టపోయిన సౌజు స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు నెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సప్లమెంటరీ బిల్స్‌ను వెంటనే చెల్లించాలని, పర్యవేక్షణ అధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు,టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి,టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు, డీటీఎఫ్ రాష్ట్రఆడిట్ కమిటీసభ్యులు సీహెచ్.వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ప్రధానకార్యదర్శి డి. సైదులు,టీఎస్‌పీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు షౌకత్‌అలీ, టీఎస్‌ఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.క్రాంతికుమార్,టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కృష్ణారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య, ముత్తయ్య, అనిల్ కుమార్,భిక్షం,శ్రీనివాస్, రమణ, వెంకటయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పండుగలా కోటి వృక్షార్చన

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సూర్యాపేట జిలా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ సమీపంలో కోమటి కుంట వార్డు నెం 2 లోని దశాబ్ది వనం లో కోటి వృక్షార్చన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు.విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసి విరివిగా 5 వేల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల యాభై వేల లక్ష్యం కాగా మండలాలవారీగా ఒక ఉద్యమంగా లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనదని కొనియాడారు.హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాల అన్నపూర్ణమ్మ, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు స్వరూప,డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీఎస్పీ నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 10న బీసీజనగర్జన బహిరంగ సభ



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో సెప్టెంబర్ 10వ తేదీన జరిగే బీసీ జనగర్జన బహిరంగ సభను జయప్రదం చేయలసిందిగా బీసీ సంక్షేమసమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్క వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక విద్యానగర్ బీసీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ మహిళలు, బీసీ జెడ్పీటీసీలు, బీసీ ఎంపీపీలు, బీసీ కౌన్సిలర్లు, బీసీ సర్పంచులు ,బీసీ ఎంపీటీసీలు బీసీ వార్డు మెంబర్లు, బీసీ ఉద్యోగులు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు, బీసీ మేధావులు, బీసీ యువజన నాయకులు, ఎంబీసీ నాయకులు , బీసీ జర్నలిస్టులు,బీసీ కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలలో బీసీ కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులలో రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంట్ లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ పెట్టాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు సతీష్,నాయీబ్రాహ్మణ, కిషోర్‌గౌడ్, సందీప్‌నాయుడు,కర్నాకర్ ముదిరాజ్, ప్రశాంత్ రజక్, నవీన్ కుమ్మరి, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దాగుడు మూతలాడడం సమంజసం కాదు

నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం టీచర్ పోస్టుల విషయంలో దాగుడుమూతలు ఆడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ విమర్శించారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలంలో రాష్ట్ర వ్యాప్తంగా 12800 పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ మునుగోడు ఉపఎన్నికలకు ముందు ప్రకటించారన్నారు.కానీ నేడు 5600 పోస్టులు మాత్రమే ఉన్నాయని చెప్పి నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.మరోపక్క బదిలీలు లేక కొంతమంది కోర్టుకు పోవడం మూలాన బదిలీల ప్రక్రియ కూడా నిలిచిందన్నారు. కోర్టులో వేసిన బదిలీల ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రవి, శ్రీను, వెంకటయ్య మల్లేశ్, ఆర్.వెంకన్న చంద్రయ్య పాల్గొన్నారు.





ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

2023 అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకొని ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ శని,ఆదివారాలలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బీఎల్ లు అందుబాటులో ఉంటారన్నారు.కొత్త ఓటరు నమోదు సవరణలు .మార్పులు చేర్పులకు తగిన సూచనలు ఇస్తారని తెలిపారు.ప్రత్యేక క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండలంలోని వెలుగుపల్లి, సింగారంతండా పోలింగ్ కేంద్రాలను సందర్శించి బీఎల్‌ఓల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ ఉన్నారు.



కోలాటంబృందాలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన(జీజేఆర్)కప్ -2023 గ్రామీణ క్రీడల్లో భాగంగా గెలుపొందిన కోలాటం బృందాలకు ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి శనివారం మండలంలోని వట్టిఖమ్మం పహాడ్, సేవాలాల్‌తండా,లక్ష్మీనాయక్‌తండా, పులి తండా,చివ్వెంల, పాండ్యా నాయక్‌తండా, అక్కలదేవిగూడెం,పిల్లలజగ్గు తండ,పాచ్య నాయక్ తండ, గుంజలూరు, గుంపుల, తుల్జారావుపేట, వల్లభాపురం,మోదిన్పురం, తిమ్మాపురం,చందుపట్ల,భీమ్లా తండా లో కోలాటంలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్‌కుమారి బాబునాయక్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, ఆలిండియా బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబు నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుట్ట గురువేందర్, ఎంపీటీసీ మిర్యాల పార్వతమ్మ గోవిం దరెడ్డి, సర్పంచ్‌భిక్షంనాయక్, రవినాయక్, ఉట్కూరి సైదులు, అమర గాని ఆంజనేయులు, ఎర్రులకల్యాణినగేశ్, లాలునాయక్, అనిల్‌నాయక్ పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్ వస్తువులపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

సామాజిక కళాశాల సైఫాబాద్‌కు చెందిన బీఎస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థులు కృషివిజ్ఞాన కేంద్రం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఆధ్వర్యంలో గ్రామ స్త్రీలకు ఎలక్ట్రికల్ వస్తువులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ ఆవరణలో మహిళలకు ఎలక్ట్రికల్ వస్తువులు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 1st మార్క్ యొక్క ప్రాముఖ్యతను, గ్యారెంటి గురించి తెలియజేశారు.రైస్ కుక్కర్, రిఫ్రిజిరేటర్, వాటర్ హీటర్, ఇండక్షన్ స్టౌ, టెలివిజన్, ఐరన్ బాక్స్, ప్రెషర్‌కుక్కర్, గ్యాస్ స్టౌ, మిక్సర్ గ్రైండర్ వస్తువుల ఉపయోగాలు, కేర్,మెయింటనెన్స్ ఎలా చేయాలో వివరించారు.ఏదైనా ఎలక్ట్రికల్ వస్తువు కొనేముందు స్టార్‌రేటింగ్, వోల్టేజ్, ధర, బ్రాండ్ చూసి తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేణుక, వనజ, నాగలక్ష్మి, మాదవి, పూజ, సునిత, పద్మ సైదమ్మ, విజయలక్ష్మి, లింగయ్య, ఉమ, సంధ్య నరసమ్మ, ఉమాదేవి, శ్రీలత, మరియు విద్యార్థులు శ్వేత, స్నేహ, అక్షిత, సింధుజ, హర్మిత, మధుమిత, రజిత, నాజిన్, పుష్ప పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

బావితరాల భవిష్యత్‌కు వృక్షాల అవసరం ఎంతో అవసరమని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మె ల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో మొక్కలు నాటి మాట్లాడారు.నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ఏకదాటిగా 8 ఏండ్ల నుండి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటించే విధంగా చర్యలు తీసుకున్న ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటడంతో నేడు తెలంగాణ హరిత తెలంగాణగా మార్చారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా లక్షల సంఖ్య లో మొక్కలు నాటి వాటిని రక్షించడంలో అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడియం వెంకటరెడ్డి, సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మెన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, తహసీల్దార్ బండ కవిత, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, కుక్కడపు గుర్వయ్య, నలపాటి భాస్కర్, రాజమహ్మద్, పెండెం వీరయ్యగౌడ్, గాలి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో..

హుజూర్‌నగర్: మానవజాతి వనగడకు మొక్కలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో లక్షలాది మొక్కలను నాటి కాపాడుతున్న అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి,వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కమిషనర్ వెంకటేశ్వరరావు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల :హరితహారం మొక్కలను సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ చెక్క ప్రియాంక నాటారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు రాంపురంలో గల వెంచర్‌లోని దశాబ్ది వనంలో శనివారం మొక్కలు నాటారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు.హరితహారం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామి కావాలన్నారు. అనంతరం ఆమె పురపాలక పరిధిలోని వైకుంఠధామం పనులను పరిశీలించారు. సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ గురించి,మేకానైజ్డ్ ధోబి ఘాట్సు నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత,ఎస్‌కె.భాష, మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఫారెస్ట్ ఎస్సై మల్లేష్ ,కార్యాలయ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.


గరిడేపల్లిలో...


హుజూర్‌నగర్‌లో...


నేరేడుచర్లలో...

తిరుమలగిరి : గ్రామాలలో, ప్రతి వీధిలో, ఇంటిలో పచ్చని చెట్లను నాటడం మూలంగా వాతావరణ కాలుష్యంతో పాటు మన ప్రాంతమంతా ప్రగతిపదములో ముందుకు సాగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మున్సిపల్‌కేంద్రంలోని ఒకటో వార్డులో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు పనిచేస్తున్న 567 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేస్తూ సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయాన్ని ఉపాధ్యాయులు హర్షిస్తూ శనివారం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ , భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బాషబోయిన గాయత్రి ,ప్రభాకర్, చందు గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ , రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ , మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ , ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు ఖజా అజీముద్దీన్ , జిట్ట వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన బత్తుల ప్రకాశ్‌గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన లక్షా పదివేల రూపాయల చెక్కును శనివారం ప్రకాశ్‌గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరిపాండ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూసీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ తో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్స్ తో వెట్టిసాకిరి చేయించు కుంటున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక చట్టాలు ఈఎస్ఐ పీఎఫ్ కార్మిక చట్టాలు ఈఎస్ఐపీఎఫ్ బీమా ఇన్సూరెన్స్ బకాయిగా ఉన్న పారితోషికాలు చెల్లించాలని రాజకీయ నాయకులు అధికారుల వేధింపులాపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, అలివేల, అనిత, సౌభాగ్య, సుజాత, లక్ష్మి ,పద్మ, పుష్ప, శోభ, ఐలమ్మ ,జ్యోతి ,మేరీ లు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక అర్బన్ కాలనీ నూతన రోడ్డుకు ఇరువైపులా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి , గౌరవ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బీబీనగర్



మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులు బీటీ రోడ్ , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్లను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ వివరాల వెరిఫికేషన్

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ విద్యార్థుల జాబితా నమోదు చేయుటకు ప్రతి సంవత్సరం ఆధార్ వివరాలను వెరిఫికేషన్ జరుగుతుందని ఆ పార్టీ నిర్వాహకులు పి. వంశీ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆలేరు పాఠశాల యాజమాన్యం లాగిన్ కొరకు కేవైసి ని కామన్ సర్వీసు సెంటర్ అథారిటీ నిర్వాహకులు వెరిఫికేషన్ చేపట్టారు. విద్యార్థుల వివరాలు అప్‌డేట్ కొరకు బయోమెట్రిక్ అప్డేట్ ను ఆదార్ సెంటర్ లో చేసుకున్న అనంతరం చేస్తామని సూచించారు. త్వరలో ప్రారంభమయ్యే మైనారిటీ, బీడి కార్మికుల పిల్లలను దరఖాస్తు చేయించగలరని ప్రదానోపాధ్యాయులు మిట్టపల్లి విజయ్ కుమార్, కాయితి ప్రభాకర్ రెడ్డిలను కోరారు.



కోటి మొక్కల కార్యక్రమం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో శనివారం, హరితహారం ప్రోగ్రాంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ భీమగాని రాములు, జడ్పిటిసి తోటకూర బీరయ్య, ఎంపీపీ చీర శ్రీశైలం ప్రారంభించి, ఉపాధి హామీ కూలీలతో 750 మొక్కలు నాటించారు. మండలంలో ప్రతి సంవత్సరం టార్గెట్ 5000 ఉన్నప్పటికీ దానిని అధిగమించి పదివేల మొక్కలు నాటినందుకు ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజీమా, గ్రామపంచాయతీ పాలకవర్గం, వి బి కే లు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, వివిధ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికొండ సత్యనారాయణ, గ్రామపంచాయతీవార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆతుకూరి ఐలయ్య, సీనియర్ నాయకులు భోగ సత్యనారాయణ, పుండరీకం నర్సింలు, వి బి కే లు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : స్వతంత్ర భారత ఉత్సవాల సందర్భంగా మండలంలోని తూర్పు గూడెం శర్బనాపురం గ్రామాలలో మొక్కలు గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ పాల్గొని మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు ,ఇందిరా ,వార్డు సభ్యులు బుగ్గ నవీన్, బోడ విజయ్, అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి ,ఆశా వర్కర్లు సుజాత, షీలా ఫీల్డ్ అసిస్టెంట్లు సుమలత, నరేందర్ నాయకులు బండి నరేందర్ ,రాజు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో శనివారం సుచీర్ ఇండియా లో కోటి వృక్షార్చన హరితహారం కార్యక్రమంలో భాగంగా 750 మొక్కలు నాటారు.చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథ రావు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సాధన,ఎంపీడీవో సందీప్ కుమార్, సర్పంచి ఎలువర్తి యాదగిరి,ఎంపీటీసీ చిట్టెంపెల్లి శ్రీనివాసరావు,ఉపసర్పంచి మల్కాజిగిరి కృష్ణ,కార్యదర్శి సైదిరెడ్డి,ఏపీఎం హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకిట్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధి తూర్పు గూడెం, సింగరాయ చెరువు గ్రామాల్లో శనివారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి యువకులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ఆటలు ఆడి మంచి ఆరోగ్యంగా దృఢంగా తయారు కావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐక్క శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయంలో మెళకువలు తెలుసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి




సన్న,చిన్నకారు రైతులు వ్యవసాయంలో మెళకువల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ అన్నారు. శనివారం సెంటర్ ఫర్ బడ్జెట్ గవర్నెన్స్ అండ్అకౌంటబిలిటి ,తెలంగాణ అగ్రి నెట్వర్క్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వెటర్నరీ మీటింగ్ హాల్‌లో వ్యవసాయ- వ్యవసాయ అనుబంధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతుల ఎప్పటికప్పుడు వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బీడీఏ సత్యబాబు బోస్ మాట్లాడుతూ వ్యవసాయ- వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెరగాలన్నారు. ఈ కార్యక్రమానికి సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా సిబిజిఏ ప్రతినిధులు బి.సోమశేఖర్, ఎండి మౌలానా, కే. శ్రీశైలం. సి డబ్ల్యు సి సభ్యులు మల్లేశం, సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య, కోడారి వెంకటేష్, కెవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ, సందేల రాజేష్, ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనేషన్ ప్రతినిధులు ఎల్లయ్య, శ్రీనివాస్, మల్లేష్, నర్సింహ, పిలుపు సంస్థ ప్రతినిధి అమరెందర్ రెడ్డి , యాత్ర ప్రతినిధి స్వప్న, స్వరూప పాల్గొన్నారు.

సత్తయ్య నిజాయితీ, నిబద్ధతకు ప్రతిరూపం

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

అనారోగ్యంతో కాలంగా ఆగస్టు 18 మృతి చెందిన మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత సంఘం జిల్లా నాయకులు చిట్టిపోలు సత్తయ్య నిజాయితీ నిబంధనలకు ప్రతిరూపం అని పేరు తెచ్చుకున్నారు.చిట్టిపోలు సత్తయ్య 1985లో నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామాల నుంచి చేనేత వృత్తి కోసం పుట్టపాక కు వలస వచ్చారు.పార్టీ సభ్యునిగా చేరారు.చేనేత కార్మిక సంఘం నాయకులు సుంచు రంగారావు సమక్షంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.నేత కార్మికుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండేవాడు.వలస కార్మికుల కు ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు మంగళగిరి కాలనీ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారు.2005 నుంచి మూడు పర్యాయాలు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా,గ్రామ శాఖ కార్యదర్శిగా మూడు పర్యాయాలు నేత కార్మికుల సమస్యలు, కూలీరేట్ల పెంపు కోసం పోరాడారు.పార్టీ నిర్మాణంలోనూ,శాఖల పనితీరులోను నిబద్ధత పాటించేవాడు. గ్రామపంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహరచన చేసేవాడు.రాజకీయ సమీకరణాల్లో దిట్టా అనిపించుకునేవారు. పోలింగ్ ఏజెంట్ గా బాధ్యతలు నిర్వహించేవారు. చిట్టిపోలు సత్తయ్య-సరస్వతికి ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉండగా చేతికి అంది వచ్చిన పెద్ద కోడుకు రవి అనారోగ్యంతో మరణించారు. చనిపోయిన కొడుకు రవికి క్రికెట్ క్రీడలు అంటే అమితాసక్తి ఉండడంతో రవి స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసేవారు. పుట్టపాక గ్రామంలోని బిసి స్మశాన వాటికలో రూ2లక్షలు సొంత డబ్బులతో శవాల దగ్ధం వాటిక నిర్మాణం చేపట్టారు.వృత్తి రీత్యా చేనేత కార్మికుడు అయినందున తమ పని తాను చేసుకుంటూ పార్టీ,నేత కార్మికులకు చేదోడుగా వాదోడుగా ఉండేవాడు.పార్టీ చీలిక సమయంలో సైతం నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పనిచేశారు.అత్యంత నిర్బంధం లో కూడా మార్క్సిస్ట్ పార్టీ వెనకాలే ఉన్నాడు.ఆ సందర్భంలో రహస్యంగా రెండవ శాఖను నడిపించేవారు. కాలనీలో జీవించే వారికి ఏ సమస్య వచ్చినా తన చేతులతోనే పిర్యాదు,ఒప్పంద పత్రం రాసేవారు.ఏ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా పార్టీల కు అతీతంగా పనిచేసేవాడు.12వ వార్డు సభ్యునిగా పోటీ చేసి అపజయం పాలైనా అధైర్య పడకుండ నిలబడిన నాయకుడు.ఎవరు ఇంటికి వచ్చినా చాయ్ తాపివ్వ కుండా పంపించే వారు కాదు.భోజనం సమయానికి వస్తే భోంచేయాల్సిందే. చిన్నా పెద్ద అని తేడా లేకుండా తానే ముందు నమస్కారం చెప్పేవాడు.





చిట్టిపాలు సత్తయ్య కాలమృతి పార్టీకి,నేత కార్మికులకు,పుట్టపాక గ్రామ ప్రజలకు తీరని లోటు

సంతాప సభకు చెరుపల్లి

అనారోగ్యంతో కాలంగా మృతి చెందిన చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు చిట్టిపోలు సత్తయ్య సంతాప సభ సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించనున్నారు.ఈ సంతాప సభకు చేనేత సంగం రాష్ట్ర నాయకులు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పలువురు నాయకులు హాజరవనున్నారు.

కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి విమర్శించారు.శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో రాచకొండ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం గత పాలకులు తీసుకొచ్చిన 44 సంక్షేమ చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చేందుకు 4 కోడ్‌లుగా విభజించిందన్నారు. పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం కార్మిక సంక్షేమ చట్టాలను తేవడంలో వెనకడికి ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. కనీస వేతన జీవోను అమలు చేయాలేని దుస్థితిలో పాలకులు ఉన్నారన్నారు.నీళ్లు నిధులు నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 2లక్షల పోస్టులను భర్తీ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొంగరి మారయ్య,నాయకులు భద్రగోని వెంకటేశం, చింతకింది చంద్రమ్మ, అనంతుల మాదేవి, అండాలు,లింగస్వామి,పిన్నింటి అరుణ, ఎర్రోళ్ల అమృత,సుక్క స్వామి, దోసర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని హనుమాపురం తాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు వందమంది కార్యకర్తలు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తాజ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో తాజ్ పూర్ గ్రామం నుండి ఎస్ కే భాషా,ఎస్.కె జమాల్,ఎస్ కె రాహుల్, ఎస్ కె లూసు, రహమాన్ రఫీ,హన్మపురం గ్రామం నుండి ఏనుగు రాజశేఖర్ రెడ్డి,అరగే శేఖర్,బండి గణేష్,తెల్జూరి పవన్,మిర్యాల భరత్,ముడుగుల మహిపాల్ ముడుగుల రాము,సింగారం నరేష్,సింగారం నితిన్,ఈరబోయిన శ్రీరామ్ తోటకూరి శంకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్,సర్పంచ్ బొమ్మరపు సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్,ఓరుగంటి వేణు ఎస్ కే యాకూబ్,గుల్లని రాజు ఓరుగంటి కృష్ణ పాల్గొన్నారు.



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర, ద్వితీయ మహాసభలను సెప్టెంబర్ 4,5, తేదీలలో నల్లగొండలోని పద్మశాలి భవన్‌లో జరిగే చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలకు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా నాయకులు గర్దాస్ నర్సింహ, కోరారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో, మహా సభలకు సంబంధించిన కరపత్రాలను చేనేత కార్మికులతో కలసి విడుదల చేసి మాట్లాడారు. చేనేత మగ్గాలకు సరిగా అందరికీ జియోట్యాగ్ వేయక పోవడం వలన కార్మికులు, అనుబంధంగా పని చేస్తున్న, కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నర్సింహ, చేనేత నాయకులు దొంత శంకరయ్య, బోడ ఈశ్వర్, సబ్బం రమేష్, ముడుదుడ్ల శేకర్, నర్మద, వెంకటేశం, జ్యోతి, సౌజన్య, గొట్టి ముక్కుల వెంకటేశం, కిరణ్, బొడ సౌజన్య, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగు విస్తీర్ణంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషత్మక తూలనం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మొదటి కోర్సులు భాగంగా ఏరువాక కేంద్రం జిల్లా వారి ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లు పంటల సాగు విస్తీర్ణం పై రైతులకు శనివారం అవగాహనా కార్యక్రమం చేపట్టారఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ మల్లేశం, ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త మధు శేఖర్ ,మండల ఏవో పద్మజ, విద్యార్థులు తేజశ్రీ ,రాధమ్మ ,దీపిక, ధృతి శ్రీ ,స్టెప్పి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

నవతెలంగాణ -బొమ్మలరామారం

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశానికే అగ్రగామిగా నిలిచిందని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు భారత వజ్రోత్సవ భాగంగా మైసిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి ఏటా లక్షల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీవో సరిత, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ కోటి మొక్కల హరితహారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జయభూమి వెంచర్ పార్కులో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంతో మొక్కలు పెరిగి వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందన్నారు. సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సంతోషంగా ఉంటారని తెలిపారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 గ్రీనరీ పెరిగిందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను పర్యవేక్షించారు. చిన్నకొండూరు రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సీటీఓ మాన్యనాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, సుల్తాన్ రాజు, కోరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, నాయకులు దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణగౌడ్, ఎంఎస్.గౌడ్, తాడూరి పరమేశ్, ఉడుగు రమేశ్‌గౌడ్, కానుగు శేఖర్ పాల్గొన్నారు.



ట్రినిటీలో వెజిటెబుల్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ ఐటీ స్కూల్‌లోని చిన్న పిల్లలకు శనివారం వెజిటెబుల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడారు. వెజిటెబుల్ డే నిర్వహించడం వల్ల పిల్లల్లో కూరగాయల మీద అవగాహన ఏర్పడుతుందన్నారు. వివిధ రకాల కూరగాయాలను ప్రదర్శనలో పెట్టామని తెలిపారు. పిల్లలకు కూరగాయల పేర్లు చెబుతూ వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ చేపట్టబడుతుందని పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు.ఆలేర్ పట్టణంలో శనివారం 75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ఒక రోజు ఒక కోటి మొక్కలు (మెగా ప్లాంటింగ్) కార్యక్రమంలో పురస్కరించుకొని ఆలేరు మునిసిపాలిటీ లో గోల్డెన్ సిటీ వెంచర్ రెడ్డిగూడెం లో ఎవెన్యూ ప్లాంటేషన్ లో సుమారు ఒక వెయ్యి ముక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్, పి. చక్రపాణి, వైస్ చైర్ పర్సన్ మోరిగాడి మాధవి వెంకటేష్ , కౌన్సిలర్ బేతి రాములు,కోఅప్షన్ సభ్యులు రియాజ్, వార్డు కౌన్సిలర్ బేతి. రాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంలో పాడి గేదె మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో బీసీ హాస్టల్ సమీపంలో తెగి పడ్డ మెయిన్ లైన్ తీగలకు గేదె మేతకు వెళ్లి తగిలి మృతి చెందాయి.మెయిన్‌లైన్ తెగేటట్లు ఉందని చెప్పినా విద్యుత్ సిబ్బంది పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, గేదె యజమాని తోకల పైడిరాజు వాపోయాడు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో డీటీహెచ్ ముందంజ

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనంద్‌భాస్కర్,జిల్లా కార్యదర్శులు సిద్దిఖ్‌పాషా, టి.ప్రభాకర్,బి.క్రాంతికుమార్ గుడిపాటి నరేష్,చర్లపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పోడురైతుల భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-చింతలపాలెం

అర్హులైన రైతులందరికి పోడు భూముల పట్టాలను ఇవ్వాలని, నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలకేంద్రంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చింతిరాల రవి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-గరిడేపల్లి

అనారోగ్య కారణాలతో ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది.ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన కంచర్ల మంజుల(39) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ పలు హాస్పిటళ్లలో వైద్యం చేయించుకుంటుంది.తన ఆరోగ్యం బాగు కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం 7 గంటల సమయంలో తన ఇంటిలో కిటికీకి చీరతో ఉరేసుకుని చనిపోయింది.మృతురాలికి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. మృతురాలి తమ్ముడు బుసిరెడ్డి జనార్దన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికి గృహలక్ష్మీ కింద ఇళ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-నాగారం

అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.శనివారం నాగారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన రూ.3 లక్షలు సరిపోవని రూ.5 లక్షలివ్వాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి గుడిపూడి వెంకటేశ్వర్లు ,నిర్మల, మారయ్య, స్వరూప, చంటిపూలమ్మ, మహేందర్, పాముకుంట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని, అభివృద్ధి పరుగులు తీస్తుందని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ తెలిపారు.శనివారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో జెడ్పీ నిధులనుండి రూ.5 లక్షలు, ఎంపీపీ నిధుల నుండి రూ.6 లక్షల వ్యయంతో లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రయినేజీ పనుల నిర్మాణానికి ఆమె స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో కలిసి భూమిపూజ చేసి మాట్లాడారు.పల్లెల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయన్నారు.అనంతరం గ్రామంలోని బీఆర్‌ఎస్ కార్యకర్త పోలేపాక లింగమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి క్వింటా బియ్యం, రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగానిశ్రీను,గుండగాని దుర్గయ్య, సూర్యప్రకాష్,సోమయ్య పాల్గొన్నారు.

ఉన్నతలక్ష్యాలను ఏర్పర్చుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పట్టణ ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ పుస్తక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు.అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావుతో కలిసి బహుమతులను ప్రదానం చేశారు.తేజ విద్యాలయ పాఠశాల విద్యార్థులు పుస్తక ప్రదర్శనశాలలో పుస్తకాలను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మేకల వెంకట్‌రావు, తీగల కర్నాకర్, గ్రంథాలయ చైర్మెన్ రహీం, పోటు రంగారావు, తిరుమలగిరి రాధాకృష్ణ, శ్రీనివాసరెడ్డి,కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం



నాగారంలో..

నవతెలంగాణ-నాగారం

మొక్కలే మానవ మనుగడకు జీవనాధారమని ఎంపీపీ కూరంమణివెంకన్న అన్నారు.శనివారం మండలపరిధిలోని ఈటూరు గ్రామంలో పండుగల కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత యాదగిరి,ఎంపీడీఓ శోభారాణి, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, ఈసీ ముక్కంటి, పంచాయతీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : ఆత్మకూర్‌ఎస్ గ్రామ పంచాయతీలో తెలంగాణ క్రీడాప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, ఎంపీడీవో మల్సూర్‌నాయక్, వీరారెడ్డి సర్పంచ్, ఏపీఓ ఈశ్వర్,టీఏ విజయ్, పీఎస్ సుధాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపులో భాగంగా కోటి వృక్షార్చన పేరుతో శనివారం మండలంలోని మహ్మదాపురం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజని, ఎంపీటీసీ పవన్,ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీఓ రవి, ఈసీ ఏకస్వామి, టీఏ అనూష పంచాయతీ కార్యదర్శి జానయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలకేంద్రంలో జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్‌మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బైరబోయిన సునీతరామలింగయ్య, పులిచర్ల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య జిల్లా కిరణ్‌కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఎంపీపీ మన్నెరేణుకలక్ష్మీ నర్సయ్య యాదవ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శనిగారపు సుశీల యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ లింగయ్య,ఈసీ నగేశ్, టీఏ నాగమణి, ఏడుకొండలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ తెలిపారు. శనివారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లురామచంద్రారెడ్డితో కలిసి ఆమె మొక్కలు నాటి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్ నాయక్, ఏపీఓ కృష్ణయ్య, గ్రామకార్యదర్శి కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్, ఈసీ భిక్షం, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ స్రవంతి, గుండగాని శ్రీను, గుండగాని దుర్గయ్య, సోమయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో రైతు వేదిక సమీపంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, ఏపీవో తానియా,పంచాయతీ కార్యదర్శి ఫాతిమా, వార్డు సభ్యులు ఆత్మూరి శేషు, సురేష్,మండల మహిళాధ్యక్షురాలు నర్సింగోజు గీత,గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, వాచేపల్లి వెంకటేశ్వర్లు, నాగయ్య, ఊదరబాబు పాల్గొన్నారు. అదేవిధంగా మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ వద్ద పట్టణ ప్రకృతివనంలో మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించించిందని,600 జామ మొక్కలు నాటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

.చివ్వెంల: మండలపరిధిలోని వల్లబాపురం గ్రామశివారు ఎస్సారెస్పీ కాలువ జాతీయ రహదారికి ఇరువైపులా మల్టిలేయర్ క్రమంలో 2000 పైగా మొక్కలను ఎంపీడీఓ లక్ష్మీ నాటారు.ఉపాధిహామీ చట్ట కింద కూలీలకు గుంతలు తవ్వే పనులను అప్పగించి నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపి, ఏపీవో ఇరుగు నాగయ్య, సర్పంచ్ జీడిమెట్ల నాగలక్ష్మి లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ టెక్నికల్ అసిస్టెంట్ దుర్గ భవాని,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చింతలపాలెం

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో ో బారి చేరికలు జరిగాయని, గులాబీ జెండాయే అందరికి అండని సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ -2 తోట సంధ్యారాణి, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి తోట శేషులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ వెంకటరెడ్డి, జడ్పిటిసి చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి, సీనియర్ నాయకులు మధిర రంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసరావు, ధణేశ్వరరావు, అబ్బాస్, రోసిరెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి కోరారు.శనివారం మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని ప్రజలందరూ ఆదరించాలని కోరారు.గత ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జలంధర్, పాషా,రామకోటయ్య రాజేష్, సాయి, కుమారి, సుజాత, నాగమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆదివారం ఉదయం జలవిహార్‌లో జరిగే మున్నూరు కాపు రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మున్నూరు కాపురాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 119 నియోజకవర్గాల ఇన్‌చార్జీలు,జిల్లా అధ్యక్షులు,మండల అధ్యక్షులు, గ్రామ కమిటీలు,పాల్గొనాలని కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలో పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు సామూహిక టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ మామిడి వెంకన్న శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువులకు నట్టల మందులను యజమానులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, ఓఎస్ జుబేద్ ఖాన్, గోపాలమిత్రలు మెహబూబ్‌అలీ, సైదులు, సైదయ్య, నగేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కండ్లకలకపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని దూపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కండ్ల కలకపై గడ్డిపల్లి కేవీకేలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న సామాజిక కళాశాల విద్యార్థినులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కండ్లకలకలు రావడానికి గల కారణాలు, నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ కుమారి, వ్యవసాయ విద్యార్థినులు మనోగ్న, శ్వేత, పుష్ప, దీపికరెడ్డి, దివ్య, వైష్ణవి, భాగ్యశ్రీ, శర్వాణి, శివాని తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా ఆశయ సాధనకు పాటుపడదాం

నవతెలంగాణ-కోదాడరూరల్

మదర్‌థెరిస్సా ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ పాటుపడాలని, నేటి యువతి, యువకులు ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీహెచ్‌ఎస్ వాకర్ సభ్యులు అన్నారు.శనివారం మదర్‌థెరిస్సా 113 వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు పంది తిరుపతయ్య,పెద్దలు చలిగంటిరామారావు, పాముల భాస్కర్, ప్రముఖ నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు పంది కల్యాణ్‌బాబు,గుండ్లపల్లిరామారావు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:డీఎస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి నిర్వహించారు.ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్మెన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ వికలాంగులకు రోగులకు,అనాథపిల్లలకు, వ్యాధిగ్రస్తులకు మదర్‌థెరిస్సా చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, పీఎన్‌ఆర్ టైలర్ పాశం నర్సింహారావు, పొదిల తిరుపతి, రాజేష్, ఎం.నరేశ్, అరవింద్, రాజు,ఇట్టిమల్ల శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలలో శిక్షణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే పెరల్స్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడలలో శిక్షణ ఇప్పించామని, క్రీడల ప్రోత్సాహకం కోసం విద్యార్థులను ఎంపిక చేశామని ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్ తెలిపారు.వాలీబాల్,బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, తదితర క్రీడాలలో విద్యార్థులను శిక్షణ కొరకు ఎంపిక చేశామన్నారు.తమ పాఠశాలలో విద్యతో పాటు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలహెచ్‌ఎం రాజశేఖర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా నాయకులు బెల్లంకొండ రామచందర్, బ్యాంక్ క్యాషియర్ రవీందర్‌రెడ్డి,పీఈటీలు గోపి, రమేశ్ పాల్గొన్నారు.

అంజలి స్కూల్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలోని అంజలి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శ్రావణమాసం సందర్భంగా శనివారం బోనాల పండుగ నిర్వహించారు.పాఠశాలలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు అన్నంబొట్ల ఫణికుమారశర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ అలకసైదిరెడ్డి, కౌన్సిలర్ అలకసరిత, పాఠశాల డైరెక్టర్ సుంకరక్రాంతికుమార్, న్యాయవాది సుంకరప్రదీప్తి పాల్గొన్నారు.

జేపీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఆర్డర్లు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

నాలుగు సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు పూర్తిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ఎనిమిది మందికి ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి రెగ్యులరైజేషన్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు సిలువేరు పెద్దయ్య, అశోక్, మహమ్మద్ జావిద్ పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవం

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సైదులు, శ్రీను

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలో శనివారం జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్, రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ ఆదేశాలనుసారం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ బొంగరాల మట్టయ్య ఆధ్వర్యంలో మాడుగులపల్లి మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంజెఎఫ్ మండల అధ్యక్షులుగా చిట్యాల సైదులు, ప్రధాన కార్యదర్శిగా దర్శనం శ్రీను, ఉపాధ్యక్షులుగా వల్లపుదాస్ కిరణ్, చెరుకుపల్లి రాజు, కార్యదర్శులుగా చక్రపాణి సతీష్, ప్రచార కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా సురేందర్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దర్శనం రాంబాబు, వల్లపు దాస్ రమేష్, పగడాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ డోర్ టూ డోర్ కార్యక్రమం

నవతెలంగాణ-డిండి

హుజూర్ నగర్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జి జరుపుల లక్ష్మీ నియోజకవర్గ నాయకులతో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రము శనివారం నిర్వహించారు. అనంతరం హుజూర్‌నగర్ మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న మహాధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

పిఆర్సీ కమిటీ వేయాలని, జులై 2023 నుంచి మధ్యంతర భృతి చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలనే, పండిట్, పీఈటిల అప్గ్రేడ్షన్ పూర్తి చేయాలనే తదితర డిమాండ్ల సాధనకై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుయస్పీసి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నకిరేకల్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి, సత్వరమే అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి జిల్లా నాయకులు వై.మధుసుదన్ రెడ్డి, బి.వెంకటేశం, టి.నర్సింహమూర్తి, యాకూబ్ ఆలీ, కే శ్రీనివాస్, పి.తిరుమలయ్య, ఆర్ రాకేష్, ఆర్.రఘు, టి భూపాల్, ఎం నాగరాజు, బి సైదులు, ఏ శంకర్, నర్సింహచారి, పి.గోపాల్, బి.వేణుగిపాల్, యాదగిరి, జి.భద్రయ్య, సిహెచ్.రవీందర్, జి.శంకరయ్య, కె.రవి కుమార్, అంజయ్య, జనార్ధన్ రెడ్డి, జయసాగర్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహ్మా కోరారు. శనివారం నకిరేకల్‌లో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి శంకర్, భవన నిర్మాణ కార్మికులు కే.నాగరాజు, ఎన్.నర్సయ్య కే.సురేష్, కేతమ్మ ,ద్రాక్ష, సుజాత, పార్వతమ్మ పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు,అధికారులు గైహాజరు

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భవిష్యత్ తరాల మనవడు కోసం చేపడుతున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.రాను రాను తూతూ మంత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారు.స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు లో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో కోటి మొక్కల నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు,మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామపంచాయతీలో జరిగే కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి పాల్గొంటారని శుక్రవారం ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావుకు ప్రకటనలో తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు గై హాజరయ్యారు.కొన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు,అధికారులు సైతం పాల్గొనలేదు.ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ ఎల్లయ్య, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రవీందర్, సూపర్డెంట్ సయ్యద్ యాకుబ్ స్థానిక సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు,ఈసీ వివేక్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నోముల భగత్ అభ్యర్థిత్వంపై సాగర్ యాదవ అసమ్మతి నేతల భేటీ

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జున సాగర్ నియెజకవర్గం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే దివంగత నేత గుండెబోయిన రామూర్తి యాదవ్ నివాసంలో నియెజకవర్గ వ్యాప్తంగా శనివారం బీఆర్ఎస్ యాదవ అసమ్మతి నేతలు శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత నోముల నరసింహ్మయ్య ఆకస్మిక మరణంతో ఉప ఎన్నికల్లో స్థానికంగా ఎంతో మంది సీనియర్ యాదవ నాయకులు ఉన్నప్పటికీ నరసింహ్మయ్య మీద ఉన్న సానుభూతితో తన కుమారుడు నోముల భగత్‌కి టికెట్ కేటాయిస్తే యాదవ సామాజిక వర్గంలోని నేతలంత కలిసికట్టుగా కష్టపడి నోముల భగత్‌ని గెలిపించామని తెలిపారు. కానీ గెలిచిననాటి నుండి ఏనాడు యాదవ నాయకులను పట్టించుకోకుండా నియంతృత్వ ధోరణితో ఎవ్వరిని లెక్కచేయకుండా, ప్రాధ్యాన్యత,మర్యాద ఇవ్వకుండా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుభవరహిత్యంతో, లెక్కలేనితనంతో యాదవ సామాజీకవర్గంలో తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకొన్నాడు అని ఇలాంటి అభ్యర్థితో ఎలక్షన్ వెళ్ళితే చాలా దారుణంగా ఒడిపోతాడాని దాని ప్రభావం రాబోయే స్థానిక ఎలక్షన్స్‌లోను ప్రభావం చూపుతుందని కావున స్థానిక యాదవులలో ఎవ్వరికి టికెట్ కేటాయించిన అందరం కలిసికట్టుగా కష్టపడి గెలిపించుకుంటామని తెలిపారు. కేసీఆర్ భగత్ అభ్యర్థిత్వాన్ని పున పరిశీలన చేయాలని కోరారు. లేకపోతే తమలో ఒక్కరు ఇండిపెండెంట్ గా పోటీ చేసి తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకొంటాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పటీసీ, మండల రైతు సమితి అధ్యక్షుడు రావుల చిన్న భిక్షం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడారి అంజయ్య యాదవ్, కట్టెబోయిన గురువయ్యా యాదవ్, మన్నెం రంజిత్ యాదవ్, కట్టెబోయిన అనిల్ కుమార్, పెద్దబోయిన శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రామూర్తి యాదవ్ కుమారుడు గుండెబోయిన కోటీష్ యాదవ్, మాజీ ఎంపీపి అల్లి పెద్దిరాజు, ఎం పి టి సి ఫోరమ్ అధ్యక్షుడు రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ సందర్శన

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని ఎంపీ యూపీఎస్ పోతునూరు పాఠశాలలో నాలుగవ శనివారం సందర్భంగా పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రముఖమైన స్థలాలను సందర్శించడంలో భాగంగా స్థానిక పోస్ట్ ఆఫీస్‌ను 5, 6,7,8 తరగతుల విద్యార్థులను స్వీయ పరిశీలన నిమిత్తం ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్ తీసుకెళ్లి చూపించారు. పోస్ట్ ఆఫీస్‌లలో జరిగే కార్యాలపాల గురించి వివరంగా విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు స్వీయ పరిశీలన అంశాన్ని చాలా ఆనందంగా స్వీకరించారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామంలో వివిధ రకాలుగా ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న, ప్రమాదంలో గాయపడిన, అకాల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధరరావు శనివారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.1,13,000 ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా తన వంతు సహాయ సహకారాలు చేస్తానని హామీ ఇచ్చారు. బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల శ్రీను, వార్డు సభ్యులు పోలగోని రాములు, ఎస్ఎంసీ చైర్మెన్ గుణగంటి సురేష్‌గౌడ్, నాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, కందికంటి రమేష్, తుమ్మల నాగేష్‌గౌడ్, కల్లేం ఈదయ్య,షెక్ మున్నీర్, తుమ్మల క్రిష్ణగౌడ్, కందికంటి యల్లయ్య, చిలుముల శ్రీను, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

29న గద్దర్, జహీర్ అలీ ఖాన్ స్మారక సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా యుద్ధ నౌక గద్దర్, సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ స్మారక సభ పోస్టర్‌ను శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం ఆవిష్కరించారు.ఈ పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రజలను చైతన్యపరిచిన గద్దర్ అన్న, సామాజిక చైతన్య రథసారథి సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ లు ప్రజా సమస్యలపై స్పందించే వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు ,కస్తూరి ప్రభాకర్, తాళ్లపల్లి రవి,దారం మల్లేష్ యాదవ్, మాలోత్ దశరథ నాయక్, మారం శ్రీనివాస్ బెజ్జం సాయి, ఖాజా హమీదుద్దీన్ మొండి కత్తి లింగయ్య ,కొత్తపల్లి సైదులు ,చేగొండి మురళి యాదవ్, నగేష్, డేగ వీటి, మౌజం హుస్సేన్, పాషా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

29న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 29న జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి మక్బుల్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో బ్యాట్మెంటన్, చెస్, హాకీ, క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు సూచించిన తేదీన ఉదయం 8 గంటలకు బ్యాట్మెంటన్, చెస్ క్రీడాకారులు ఇండోర్ స్టేడియంలో, హాకీ క్రీడాకారులు అబుట్‌డోర్ స్టేడియంలో హాజరు కావాలని తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

తమ సమస్యలు పరిష్కరించాలంటూ శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.మహేందర్‌రెడ్డికి ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీఐటీయూ అనుబంధ సంఘం ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, సుజాత, అరుణ, ఎస్‌కే.సైదాబీ, వెంకటమ్మ కలమ్మ ,పల్లె కంసల్య, జాజాల అనిత, ఆంగోతు రోజా, పందుల పద్మ, జయమ్మ బాలమని, పార్వతమ్మ దుర్గమ్మ, కడారి సునీత, లాలి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.18 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. శనివారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఆశ వర్కర్లు దామచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పిఆర్సి, ఏరియాస్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాపా నాయక్, జయమ్మ, అవాజ్ కమిటీ నాయకులు ఖాజా మొయినుద్దీన్, భూ లక్ష్మీ, సైడమ్మ, పద్మ, శారదా తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని ఈదలగూడెం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చైన్ స్నాచర్ అరెస్ట్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై బి.శ్రీనునాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఈదులగూడెం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా పసుపులేటి సాయినాథ్ బాబు అనే వ్యక్తి బైక్ మీద అనుమానస్పదంగా వస్తుండడంతో పోలీసులు అతని ఆపి తమదైన శైలిలో విచారించగా సాయినాథ్ బాబు ఈనెల 24న పట్టణంలోని ముత్తిరెడ్డికుంటకు చెందిన మునుగోటి వరమ్మ అనే మహిళ మెడల నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడును గుంజుకొని వెళ్లినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. అంతేకాకుండా 2017 సంవత్సరం నుండి ఇప్పటివరకు నగరంపాలెం, మేడికొండూరు, నల్లపాడు, పిడుగురాళ్ల, కొత్తపేట, పట్టాభిపురం, మార్టూరు పోలీస్ స్టేషన్లలో సాయినాథ్ బాబుపై పలు కేసులు నమోదైనట్లు తెలిపారు. నల్లపాడు పోలీస్ స్టేషన్లో అతనిపై రౌడీషీట్ కూడా నమోదయి ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన సాయినాథ్ బాబు నుండి దొంగలించబడిన 3 తులాల బంగారు తాడును స్వాధీనం చేసుకొని మిర్యాలగూడ సబ్ జైలుకు జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని ఆయన తెలిపారు.

మిశ్రమ పంటల సాగుతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కేతెపల్లి

మిశ్రమ పంటల సాగుతో రైతులు అధిక దిగబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వై.సుచరిత అన్నారు. శనివారం కేతేపల్లి మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో వ్యవసాయశాఖ హరితహారం కార్యక్రమంలో భాగంగా పాల్గొని పొలంగట్లపై మునగ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుచరిత హరితహారం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించి రైతులు అందరు కూడా పొలం గట్లపై అనుకూలమైన టేకు, మునగా తదితర మొక్కలు నాటుకోవాలని తద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని తెలిపారు. తరువాత కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏఆర్ఎస్‌కే ఎరువుల షాప్‌ను సందర్శించి ఎరువుల లభ్యత, అమ్మకాలు గురించి అడిగి షాపులో ఉన్న ఎరువుల నిల్వాలు గురించి తెలుసుకున్నారు. ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపీఓ ఎస్ మీషిన్ ద్వారా మాత్రమే చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ గర్రం శశికళ, మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈఓ బాలరాజు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనారాయణ,రైతులు వెంకట్ రెడ్డి, సైదులు, రవి, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం నోముల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు, కేసీఆర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శనివారం వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గర్షకోటి వెంకన్న గర్షకోటి శంకర్, పగిళ్ల వెంకన్న, మాచర్ల తిరుమలేశ్, సుక్క నాగరాజు, గుండపురి నాగరాజు, పెద్ది లింగయ్య, మాచర్ల శ్రీను, కొయ్యల నాగమణి, ఎర్ర రేణుక, గ్యార జానయ్య, ముస్కు శంభులింగారెడ్డి, ఆలగడుప కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్యగౌడ్, నాయకులు వీర్లపాటి రమేష్, భీమనబోయిన లింగరాజు, ఎలమ కంటి జానయ్య ఆలకుంట్ల సైదులు పాల్గొన్నారు.

'రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

నవతెలంగాణ -చండూరు

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శనివారం మండల పరిధిలోని శిరిదేపల్లి, దుబ్బగూడం, లక్కినేనిగూడెం, గ్రామాలలో యాత్ర సాగింది. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోడి గిరిబాబు, ఉపాధ్యాక్షుడు వంగూరి యాదయ్య, పట్టణ అధ్యక్షుడు భాస్కర్, శేఖర్, అశోక్, ఖలీల్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

రహదారంతా గుంతల మాయం ..

సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణగౌడ్

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని పలివెల గ్రామంలోని ఓ రైతు భూమి నుండి టీపాస్ ద్వారా అనుమతులు పొందిన కాంట్రాక్టర్ రోజు వందల లారీలల్లో ఓవర్ లోడ్‌తో ఇసుక రవాణా చేయడంతో రోడ్ అంతా గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని కోతులారం సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని పలివెల ఇసుక రిచ్ నుండి, సర్వేల్, కొతులాపురం, గుడిమల్కాపురం నుండి చౌటుప్పల్‌కు వెళ్లే రోడ్డుపై నుండి రోజు వందల సంఖ్యలో ఇసుక లారీలో ఓవర్‌లోడ్‌తో ఇసుక రవాణా చేస్తుండగా రహదారిపైనే ఉన్న గుంతలో దిగబడడంతో ఆ రహదారి నుండి చౌటుప్పల్ నుండి మునుగోడుకు వెళ్లే వాహనాలు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ఇసుక రిచ్ నుండి వెళ్లే లారీలలో తూకం నిబంధనలను పాటించకుండా కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యాంగ లారీలలో ఓవర్ లోడులతో ఇసుక రవాణా చేస్తున్న ఇసుక కాంట్రాక్టర్‌కు మంజూరు చేసిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవలసిన మైనింగ్, టీఎంసీ అధికారులు కాంట్రాక్టర్ ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో కాంట్రాక్టర్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా ఇసుక వ్యాపారం సాగుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కందుల నరసింహ , వీరమల్ల అండాలు , కనకాల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ జాబితా రూపకల్పన

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ధ్రువీకరణ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర



ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, ఆర్డీఓలు రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

హరితహారం విజయవంతం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లాలో ప్రతి మండలంలో, గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో జిల్లా లక్ష్యం 8 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. నల్లగొండ నియోజకవర్గం కనగల్ మండలం శేరి లింగోటం గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ పాల్గొని మొక్కలు నాటారు. జిల్లాకు లక్ష్యం గా నిర్ణయించిన 8 లక్షల మొక్కలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీ లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం పండుగ వాతావరణం లో నిర్వహించినట్లు తెలిపారు. శేరి లింగొటం జీపీలో శనివారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో బాగంగా 250 మొక్కలు, కనగల్ మండలంలో 17,200 మొక్కలు నాటుతున్నట్లు ఎంపీడీఓ వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఏపిఓ సుధాకర్, ఎంపిఓ ముజీ బుద్ధిన్,పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

కోటి వృక్షార్చన హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం రైల్వే స్టేషన్ సమీపంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, రావుల శ్రీనివాసరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : స్వాతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా శనివారం నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో నాంపల్లి మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, ఎంపిటిసి బెక్కం రమేష్, సర్పంచ్ అంగిరేకుల పాండు, ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య వార్డ్ మెంబర్లు గడ్డి పుల్లయ్య, గుండు రఘుపతి, అన్నేపాక ఈదయ్య, గడ్డి అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ జావిద్ , అటవీశాఖ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక జేబీ కాలనీలో హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నాటిని ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో బాలరాజురెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఏపీవో రామచంద్రనాయక్, ఈవో వీరబాబు వార్డు సభ్యులు బీ.దుర్గయ్య, కే.వెంకటయ్య, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : స్వతంత్ర వజ్రొత్సవాల ముగింపు



సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్ద వూర మండలం చలకుర్తి సంపద వనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమ్మలడపల్లి లలిత వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాళ్, తహసిల్దార్ సరోజ, ఏపిఓ వెంకిటేశ్వర్లు, పెద్దవూర మండల పంచాయితి కార్యదర్శులు, చలకుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో భువనగిరి రోడ్డులో మల్లన్న గుట్టకు వెళ్లే దారిలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాలలో 2000 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ,సిలివేరు మౌనిక శేఖర్, కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, రుద్రవరం యాదయ్య, జిట్ట చంద్రకాంత్, కోనేటి ఎల్లయ్య, జగిని బిక్షంరెడ్డి, శీల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పాలుపంచుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం నందికొండ హిల్ కాలనీలోని నెహ్రూ పార్క్‌లో పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అనంతరం నాగార్జునసాగర్ నడికొండ మున్సిపాలిటీ పైలాన్ పిల్లర్ వద్ద నుండి బైపాస్ వరకు రూ 8.5 కోట్లతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్ల పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మంద రఘువీర్, మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, భుషరాజుల కృష్ణయ్య, యూత్ అధ్యక్షులు ఆవుదొడ్డి రాహుల్, కౌన్సిలర్ రమేష్ జి, నాయకులు ఊర శ్రీను, చంద్రమౌళి, శ్రీకర్ ,చంద్రయ్య, మధు, వెంకన్న, అర్జున్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : స్వతంత్ర భారత వజ్రోత్సవలు ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం దేవరకొండ పురపాలక సంఘ పరిధిలో ఖిల్లా ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే రమావత్



రవీంద్ర కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, స్థానిక కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవిసైదులు, వేముల రాజు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, చిత్రం ప్రదీప్, వున్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు సందర్భంగా కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని మూసి రోడ్డు కట్టమీద కుడివైపు మార్గంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాదనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సుస్థిరాభివృద్ధి, జీవ వైవిధ్యానికి , ప్రకృతి సంరక్షణకు హరితహారం తొలిమెట్టు అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం.ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపుమేరకు జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మెగా హరితహారం కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ వై ప్రశాంతి, డా వగ్గు సైదులు, రామచంద్రుడు, నాగరాజు, స్వప్న, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌వీఎస్ కన్వెన్షన్‌హాల్‌ను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రం సూర్యాపేట రోడ్డు తిరుమల హిల్స్‌లోని కొప్పుల వెంకటరెడ్డి రేణుక, గుంటకండ్ల రాజశేఖర్‌రెడ్డి స్వాతి, దంపతులు నూతనంగా నిర్మించిన ఆర్‌వీఎస్ కన్వెన్షన్ హాల్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కన్వెన్షన్‌హాల్ జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణంలో ఇంత మంచి సువిశాలమైన ఏసీ కన్వెన్షన్‌హాల్‌ను ప్రారంభించడం తిరుమలగిరి పట్టణ వాసులకు చాలా శుభదాయకమని వారికి అభినందనలు తెలిపారు.అదేవిధంగా పట్టణవాసులకు అందుబాటులో ఉండే విధంగా ఏసీ ఫంక్షన్లుహాల్ ఏర్పాటు చేయడం, వ్యాపార రీత్యా మంచిగా అభివృద్ధి సాగాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్,ఎంపీపీ స్నేహలత,జెడ్పీటీసీ



దూపటి అంజలి తదితర నాయకులు పాల్గొన్నారు.



ఫార్మసీ కళాశాలలో గెట్ టుగెదర్ పార్టీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో వాత్సల్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో ఘనంగా గెట్ టుగెదర్ పార్టీ , మదర్ థెరీసా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సురేష్ పాల్గొని మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట సురేష్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలోనే కాకుండా రీసెర్చ్ అంశాల్లో కూడా ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సురేష్ , వాత్సల్య ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ శీలం శరత్ చంద్ర , అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేందర్, నాగేశ్వరరావు, నరేందర్, వెంకటేష్, కరుణాకర్, సాయి, రంగ, కప్పల సౌజన్య, బల్ల భవాని, లైబ్రేరియన్ ఉమా విద్యార్థులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ శంకరయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ పరిధిలోని ఏఎన్ఆర్ గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ2 వార్డు యువజన విభాగం అధ్యక్షులు చింతకాయల నగేష్‌వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, వెంకటేష్,ఆలేరు మాజీ ఎంపీటీసీ సభ్యులుఎండి జాయినుద్దీన్ పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

నవతెలంగాణ-గుండాల

అర్హత కలిగి గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి వారందరికీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గుండాల మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు గృహలక్ష్మి,దళిత బంధు,బీసీలకు,మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం లాంటివి గ్రామ సభలు పెట్టి ఆ సభల్లో నిజమైన పేదలను,లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అనేక మంది నిరుపేదలు ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇస్తుందని కండ్లు కాయలు కాసేలా ఎదురు చూశారని,ఇప్పుడు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు తీసుకున్నదని ఇప్పటికైనా ఇండ్లు లేని ఇంటి స్థలము ఉన్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకంకు ఎంపిక చేయాలని అన్నారు.సిమెంటు,స్టీలు,ఇసుక,కంకర ధరలు,కూలీ రేట్లు పెరిగినందున ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండు చేశారు.

ఆరుట్ల దంపతుల ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం భూమి , భుక్తి, వెట్టిచాకిరీ విముక్తికోసం జరిగిన పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర ప్రముఖమైనదని, వారి ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి 38వ వర్థంతి సంభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, నాయకులు మామిడాల సోమయ్య, రాష్ట్ర నాయకులు కొల్లూరు రాజయ్య ,ప్రవీణ్ ,తుంగ కుమార్ ,రాజు, మల్లేశం ,ఆంజనేయులు ,జానమ్మ, బాలయ్య ,సోమలింగం ,సరళ ,పూలమ్మ, నాగమణి ,బాలమని తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపురం నూతన గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన

- హాజరైన ఎమ్మెల్యే, జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బిఎన్ తిమ్మాపురం నూతన గ్రామంలో శనివారం గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివరాజు గౌడ్ లు హాజరై , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, మాజీ ఎంపిటిసి జిన్న మల్లేశం, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, పాల సంఘం మాజీ చైర్మెన్ జిన్నా నర్సింహా,బిజెపి నాయకులు వల్లసు రాజు కాలభైరవ కుషంగల ప్రభాకర్, పిన్నం నారాయణ, పిన్నం పాండు, ఉడుత వీరాస్వామి,వలందాసు గండయ్య, వల్దాస్ బాల్ రాజ్ పాల్గొన్నారు.

నిరుద్యోగులను దగా చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్ /ఆలేరు రూరల్

నిరుద్యోగులను దగా చేసిన ప్రభుత్వం వేలాది టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయలేని బి ఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజా డి కుమార్ అన్నారు. శనివారం ఆలేరు నుండి మంతపురి రోడ్డుమీద ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ,జిల్లా సహాయ కార్యదర్శి చినబోయిన బాలకృష్ణ ,జిల్లా నాయకులు కృష్ణ ,ఉదయ్ ,అరుణ్ ,నరేష్ ,ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

పట్టణకేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీపరిధిలో నూతనంగా కార్యాలయ భవనము, కమర్షియల్ నిర్మాణం కోసం శనివారం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వరంగల్ మల్లేశం స్థల పరిశీలన చేశారు. మార్కెట్ యార్డ్ గంజినందు అకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ ఓకే రెడ్డి , జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, మార్కెట్ కమిటీ కార్యదర్శి డి అంజి రావు , సిబ్బంది పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ బతికించాలి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

నాటిన ప్రతి మొక్కను బతికించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, ఎంపీడీవో రాములు అన్నారు.దేశ స్వాతంత్ర్య వజ్రా ఉత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షోత్సవ కార్యక్రమం శనివారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో 750 మొక్కలను నాటారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల,గ్రామస్థాయి అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాలలో 750 చెట్లు నాటే కార్యక్రమాన్ని ఆయా గ్రామ సర్పంచులు శనివారం ప్రారంభించారు. నాతాళ్ళ గూడెం గ్రామంలో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉలిపే మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కను నాటి, ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోటే నరసింహ, వార్డ్ మెంబర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వి బి కే, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.



ఆర్టీసీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని పులిగిల్ల గ్రామంలో టిఎస్ఆర్టిసి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గమ్యం యాప్ గురించి, అదే విధంగా వివిధ శుభకార్యాలకు ఏ విధంగా బస్సు ను బుక్ చేయాలో, అదేవిధంగా ఆర్టీసీ ఇస్తున్న అన్ని సౌకర్యాల గురించి ప్రజలకు విలేజ్ బస్ ఆఫీసర్ ఎస్ వెంకటయ్య ఆధ్వర్యంలో శనివారం వివరించడం జరిగింది. అలాగే కార్గో పార్సెల్ సర్వీస్ గురించి కూడా తెలియజేసి ఆర్టీసీ విసిటింగ్ కార్డ్స్ ను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, ఫైళ్ళ గణపతి రెడ్డి, నక్కల మల్లారెడ్డి, బర్మ నరసింహ, బుగ్గ మహేందర్ ,మెరుగు కృష్ణ, మెరుగు సత్యనారాయణ, వరికుప్పల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్ పేట గ్రామంలో శనివారం, ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సుశీల దేవి సహకారంతో 60 మంది వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సర్పంచ్ ఆరె స్వరూప, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, వార్డు సభ్యులు గాజుల రఘుపతి, మచ్చ విగ్నేష్, మారబోయిన రాములు, ఎల్లయ్య, గాజుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనాజీపురంలో హరితహారం

భువనగిరిరూరల్: భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో హరితహార కార్యక్రమం భాగంగా శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రెసిడెంట్ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సిపిఎం నాయకురాలు ఏదునూరి ప్రేమలత మల్లేశం లు హాజరై, మొక్కలు నాటారు. పచ్చదనం కోసం మొక్కలు నాటడం స్వచ్ఛమైన గాలిని పీల్చడం కోసం భవిష్యత్తులో ఈ మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, వార్డ్ మెంబర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.